తెలంగాణ జాతిపిత కేసీఆర్

- ఘనంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు
- పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసిన గులాబీ శ్రేణులు

అచ్చంపేటలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొల్లాపూర్‌లో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గులాబీశ్రేణులు

బిజినేపల్లిలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాజిపేటలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమవీరుడు, ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మున్సిపల్ ఎడ్మసత్యం కోరారు. పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు సూర్యప్రకాశ్‌రావు, బావండ్ల మధు, భోజిరెడ్డి, సైదులుగౌడ్, తాహెర్‌అలీ, మనోహర్‌రెడ్డి, శేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా భారత్ జాగృతి ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పావని, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో...

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 17 : పట్టణంలోని గాంధీనగర్‌లో శనివారం తెలంగాణ జాగృతి జిల్లాధ్యక్షురాలు పావని ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. రాష్ట్ర సాధనకు పార్టీని స్థాపించి ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపించిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బోజిరెడ్డి, నాయకులు పాండురంగారెడ్డి, విజయలక్ష్మి ఉన్నారు.

ఊర్కొండ మండలంలో..

ఊర్కొండ, ఫిబ్రవరి 17 : తెలంగాణ ప్రధాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలో ని ఊర్కొండపేట మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పబ్బతి అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజేశ్, అశోక్, శ్రీశైలం, జంగయ్య, ఆంజనేయులు, చందు, శ్రీశైలం, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శనివారం అచ్చంపేట డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమ నేత కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అమీనోద్దీన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పులిజాల రమేశ్, కౌన్సిలర్లు గడ్డం రమేశ్, సోమ్లా నాయక్, కుతుబుద్దీన్, నర్సింహ, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, ఫిబ్రవరి 17: తెలంగాణ ఉద్యమ సారథి, స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను శనివారం కొల్లాపూర్ పట్టణంలో గులాబీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముచ్చెర్ల రామచందర్‌యాదవ్ ఆధ్వర్యం లో కొల్లాపూర్ పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు,నాయకులు పటాకులు కాల్చి, కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కేక్‌కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ముందుగా బీఆర్ఎ స్ పార్టీ కార్యాలయం నుంచి పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీగా ఎన్టీఆర్ చౌరస్తాకు చేరుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జంబులయ్య, కౌన్సిలర్ పస్పుల కృష్ణ, మున్సిపల్ కో ఆప్షన్‌సభ్యుడు రుక్మొద్దీన్, పార్టీ నాయకులు కట్టాశ్రీనువాసులు, కాడం శ్రీనివాసులు, ఎల్ఐసీ పాష, పాషా, సూర్యప్రకాశ్, పస్పుల రామకృష్ణ, నిరంజన్, సాయిరాం యాదవ్, హరికృష్ణ, బాలునాయక్, దేవనికుమార్‌మాదిగ, భాస్కర్‌గౌడ్, నరేందర్ పాల్గొన్నారు.

కేసీఆర్ కారణజన్ముడు..

వెల్దండ, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కారణజన్ముడని మాజీ ఎంపీపీ, సీనియర్ నేత పుట్టా రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా. కేసీఆర్ జన్మదిన కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ నర్సింహ, మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, ఫిబ్రవరి17 : మండలంలోని బీఆర్ఎస్ నాయకులు పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుల వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో రాజేశ్, సురేందర్‌గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మతీన్, కొల్లాపూర్ మార్కెట్ డైరెక్టర్లు రఫీ, రామకృష్ణ, కోఆప్షన్ సభ్యుడు అబ్దులా పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 17 : మండలం కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేసి విద్యార్థులకు స్వీట్లు, దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, వైస్ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

చారకొండ మండలంలో..

చారకొండ: ఫిబ్రవరి 17: తెలంగాణ కారణజన్ముడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి వేడకలు నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గజ్జెయాదయ్యగౌడ్, మండల అధ్యక్షుడు రవీందర్, పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, ఫిబ్రవరి 17: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీలక్ష్మి, విండోచైర్మన్ నర్సయ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో శివశంకర్, రవిచంద్రారెడ్డి, రేవతి, ఎంపీటీసీలు ఆంజనేయులు, పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు కేక్‌కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు పులేంధర్‌రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

కల్వకుర్తి : పాలమూరు చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చారకొండలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

వెల్దండలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెంట్లవెల్లిలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఊర్కొండ : ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేడు భవనం ప్రారంభం

తాడూరు, ఫిబ్రవరి 17 : మండలంలోని సిర్సవాడలో ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల భవనాన్ని ఆదివారం ఎంజేఆర్ ట్రస్ట్ అధినేత, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు డైరెక్టర్ రఘునందన్‌రెడ్డి తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు **కుందవరం మాధవ రెడ్డి తండ్రి కొండల్ రెడ్డి, వయస్సు: 74, వృత్తి: వ్యవసాయం, అజిలాపూర్ గ్రామం, మండలం, వెల్దండ జిల్లా, నాగర్ కర్నూల్ గారి పొలం సంబంధించిన సర్వే నెంబరు (1) 1/ఈ/2 1 ఎకరం-04 గుంటలు, (2) సర్వే నెంబరు 2/4, 2/5 మొత్తము 7 ఎకరాల -39 గుంటలు పొలము అజిలాపూర్ శివారులో వెల్దండ మండలం, నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న పొలము శ్రీయుత గౌరవనీయులైన తెలంగాణ హైకోర్టు వారి సమక్షములో కేస్ నెం. డబ్ల్యుపి/46457/2022 నందు పెండింగ్ ఉన్నది** కారణంగా పైన తెలిపిన సర్వే నెంబర్లలో ఆక్షేపణలుగాని అభ్యంతరాలు గాని ఉన్నయెడల మరియు ఏవైన లావాదేవీలు జరిపినచో చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇంకా ఎలాంటి పత్రములు ఉన్న క్రింద తెలిపిన న్యాయవాదిని సంప్రదించగలరు.

అజాం ఖాన్, న్యాయవాది
కేరాఫ్ రచనా రెడ్డి మరియు అసోసియేట్స్
రామాంతాపూర్, హైదరాబాద్.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★**త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా** మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

ప్లాట్లు కొనబడును

★**హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల,** రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED

స్థానిక మహబూబ్‌నగర్‌లో షోరూమ్‌లు, ప్రైవేట్ కార్యాలయాలు, దుకాణాలు, ప్రైవేట్ ఆసుపత్రులు, హోటళ్లు, ప్రైవేట్ పాఠశాలలు మరియు మొదలైన వాటియందు పని చేయుటకు సేల్స్ మ్యాన్, ఆఫీస్ బాయ్‌లు, క్యాషియర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, డ్రైవర్లు, నర్సులు మరియు అన్ని రకాల ఉద్యోగస్తులు కావలెను. **సెక్యూర్ అసోసియేట్స్ మ్యాన్‌పవర్ సర్వీసెస్** ద్వారా, న్యూ టౌన్ మహబూబ్‌నగర్.
సంప్రదించండి. మొబైల్ నెంబర్స్ : 8142193223, 9573960205.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్లాస్టిక్‌తో ఎన్నో అనర్థాలు

- డీఈవో గోవిందరాజులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 17 : ప్లాస్టిక్ వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయని, ప్లాస్టిక్‌ను నివారించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర జాతీయ దళం, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు అనే అంశంపై జిల్లా కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో శనివారం హైడ్రామా, మోనో యాక్షన్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్జీసీ స్టేట్ కో ఆర్డినేటర్ రాజశేఖర్, జీహెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బడిపంతులైన ఎంపీడీవో

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 17 : మండలంలోని మార్చాలలో ప్రాథమిక పాఠశాలలో శనివారం ఎంపీడీవో వెంకట్రాములు విద్యార్థులకు బడిపంతులుగా మారి పాఠాలు బోధించారు. ఆయన వెంట కార్యదర్శి రమేశ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

డబ్బులు వసూలు చేయరాదు

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 17 : గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యుల నుంచి యాప్‌లు, ఆన్‌లైన్ నమోదు పేరిట ఎవరైనా డబ్బులు వసూలు చే స్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీఎం శ్రీహరి అన్నారు. శనివారం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కోసం డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 17 : పట్టణంలోని 8వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో సీసీరోడ్లు, డ్రైనేజీ లు సరిగ్గా లేకపోవడంతో దోమలు అధికమై విష జ్వరాలు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 17 : మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ దేవరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ డిపో నుంచి ఆదివారం నుంచి 26వ తేదీ వరకు వారం రోజులు నాగర్‌కర్నూల్ డిపో నుంచి మేడారంకు బస్సులు నడుపుతున్నందున వివిధ రూట్లలో తిరిగే బస్సులు తక్కువగా ఉంటాయని, విద్యార్థులకు బడి బస్సులు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించి సహకరించాలని కోరారు.

వైభవంగా పాలెం వెంకన్న రథోత్సవం

బిజినేపల్లి, ఫిబ్రవరి 17: పాలెం గ్రామంలో అలివేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం అర్ధరాత్రి వేంకటేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గోవిందనామస్మరణతో మారుమోగింది. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు, పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను రథంపై గ్రామంలోని రచ్చకట్టవరకు లాగారు. అదేవిధంగా బిజినేపల్లిలోని ఆనందగిరి లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం దీప్పొత్సవం, ఎద్దుల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శేఖర్‌రెడ్డి, ఈవో రంగారావు, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ లావణ్యనాగరాజు, సురేందర్ పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 17: మండలంలోని దేవునితిర్మలాపూర్‌లో వేంకటేశ్వరస్వామి బ్ర హ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ సత్యం శనివారం ప్రకటనలో తెలిపారు. ఆదివారం అంకురార్పణ, 19న ధ్వజారోహణం, గజవాహనసేవా, 20న శేషవాహనసేవ, 21న హనుమాన్ వాహన సేవ, 22న గరుడ వాహనసేవ, 23న కల్యాణోత్సవం, 24న రథోత్సవం, 25న అశ్వవాహన సేవ, 26న హంస వాహనసేవ, చక్రస్నానం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సభ్యులు పేర్కొన్నారు.

పాలెంవెంకటేశ్వరస్వామి రథోత్సవం పాల్గొన్న భక్తులు

అగ్నికి ఆహుతైన బుడ్డపాల్లు, గడ్డివాము

కల్వకుర్తి, ఫిబ్రవరి 17 : మున్సిపాలిటీలోని సంజాపూర్ సమీపంలో కేఎల్ఐ కాలువ సమీపంలో శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు 8 ట్రాక్టర్ల బుడ్డపాల్లు,7 ట్రాక్టర్ల గడ్డివాముకు నిప్పంటించినట్లు బాధితుడు శ్రీశైలం తెలిపాడు. బుడ్డపాల్లు, గడ్డివాము పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే పశువుల కొట్టంలో ఉన్న పాడి ఆవులు స్వల్పంగా గాయపడ్డాయని బాధితుడు తెలిపారు. వీటి విలువ దాదాపు రూ.2 లక్షలకు పైగా ఉంటుందని చెప్పాడు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు చెప్పాడు.

సీసీ కెమెరాలతో రక్షణ

వెల్దండ, ఫిబ్రవరి 17 : సీసీ కెమెరాలతో అన్ని విధాలా రక్షణ ఉంటుందని కొత్త్రమాజీ సర్పంచ్, వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం కొత్త్రలో రూ.4 లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాములు, సత్యనారాయణ ఉన్నారు.

సీఐ,ఎస్సైలకు సన్మానం

వెల్దండ, ఫిబ్రవరి 17 : బాధ్యతలు చేపట్టిన సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్సై రవిని బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో సన్మానించారు. శనివారం నాయకులు ఇరువురికి సన్మానించారు.

బీమా చెక్కు అందజేత

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 17 : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని యాపట్లకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శివశంకర్ కుటుంబానికి శనివారం హైదరాబాద్‌లో మాజీ హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో అజయ్‌కుమార్ ఉన్నారు.

24న టెక్నికల్ కోర్సు పరీక్షలు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 17: టెక్నికల్ సర్టిఫికెట్(టీసీసీ)-2024 పరీక్షలను ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు శనివారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో జిల్లా పేరు, ట్రేడ్ కోడ్, ట్రేడ్ పేరు, విద్యార్థి పేరు, పుట్టినతేదీ నమోదు చేసి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

శ్రీశైల నిత్యాన్నదానానికి విరాళం

శ్రీశైలం, ఫిబ్రవరి 17 : శ్రీశైల ఆలయ నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఎం. మనోహర్‌రెడ్డి రూ. 5 లక్షల విరాళం అందజేశారు. శనివారం ఆయన ఏఈవో ఫణిధర్ ప్రసాద్, పర్యవేక్షకురాలు హిమబిందుకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దర్శనం కల్పించారు.

ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ఆదివాసీల వినతి

కొల్లాపూర్, ఫిబ్రవరి 17: కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి మండలాల్లోని ఆదివాసీలు తమ వ్యవసాయ భూముల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలంటూ శనివారం ట్రాన్స్‌కో సబ్ డివిజన్ కార్యాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో భూములకు సాగునీటి వసతి లేనందున ప్రభుత్వం ఉచిత కరెంట్ అమలులో భాగంగా ట్రాన్స్‌పార్మర్లను ఏర్పాటు చేయాలని, అలాగే తమ ఇండ్లకు ఉచిత కరెంట్ అమలుచేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఆదివాసీల అధ్యక్షుడు మని హన్మంతు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, రాములు, మాజీ సర్పంచ్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా శ్రీనివాసులు

కోడేరు, ఫిబ్రవరి 17: మండల ఎం పీడీవోగా శ్రీనువాసులు శనివారం బాధ్యత లు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తు న్న బాలచంద్రసుజన్ యాదాద్రి జిల్లాకు బ దిలీపై వెళ్లగా జెడ్పీ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనువాసులు ఇక్కడికి బదిలీపై వచ్చారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, ఫిబ్రవరి 17: ఎంపీడీవోగా పట్టాభిరాం శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ శంకర్‌నాయక్ ఎంపీడీవోను సన్మానించారు. ఈజీఎస్ ఏపీవో లక్ష్మి వనపర్తి జిల్లాకు బదిలీ అయ్యారు. ఇన్‌చార్జి ఏపీవోగా లింగస్వామిని నియమించారు.

పీహెచ్‌సీ తనిఖీ

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 17: పీహెచ్‌సీని శనివారం ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి వైస్ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో వైద్యులు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు.

ముగిసిన గిరిజన క్రీడోత్సవాలు

కొల్లాపూర్, ఫిబ్రవరి 17: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా పట్టణంలోని గిరిజన భవన్ ఆవరణలో మూడు రోజులపాటు నిర్వహించిన తాలూకాస్థాయి గిరిజన క్రీడోత్సవాలు శనివారం ముగిశాయి. ఉత్సవ కమిటీ, గిరిజన ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పలు తండాల నుంచి భారీ సంఖ్యలో గిరిజన క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బోజ్యానాయక్, మాజీఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు, మాజీ జెడ్పీటీసీలు హన్మంత్‌నాయక్, బస్తీ రాంనాయక్, మాజీ ఎంపీటీసీ పాల్గొన్నారు.

గోళి శ్రీనివాస్‌రెడ్డికి ఘన సన్మానం

వెల్దండ, ఫిబ్రవరి 17 : రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డిని నారాయణపూర్ గ్రామస్తులు సన్మానించారు. శనివారం ఆయనను కలిసి గత ప్రభుత్వంలో బీటీ రోడ్డు మంజూరు చేయించినందుకు సన్మానించారు. కాగాసీసీరోడ్ల మంజూరుకు కృషిచేసిన ఎంపీ రాములు, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యాచరణపై ప్రణాళికలు సిద్ధం చేయాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 17: వచ్చే ఏడాదిలో చేయబోయే కార్యాచరణపై శాస్త్రవేత్తలు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఏడీఆర్ మల్లారెడ్డి సూచించారు. శనివారం పాలెంలో జయశంకర్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రీయ సలహాసంఘం, ఏరువాక కేంద్రం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. గతేడాది చేపట్టిన కార్యక్రమాలు, ప్రణాళికపై చర్చించారు. జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, పశు సంవర్ధకశాఖాధికారి రమేశ్, ఉద్యానవన శాఖాధికారి సురేశ్, జిల్లా భూగర్భ జలశాఖాధికారి రమాదేవి పాల్గొన్నారు.

బాలికా విద్యపై అవగాహన

అచ్చంపేటటౌన్, ఫిబ్రవరి 17: పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శనివారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్‌వైజర్ విజయమణెమ్మ, జెండర్ స్పెషలిస్టు వెంకటమ్మ హాజరై బాలికల చదువు, ఆరోగ్యం ప్రాముఖ్యత, సమాజం పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఇందిరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ నిర్మూలనపై అవగాహన

అమ్రాబాద్, ఫిబ్రవరి 17: నేషనల్ ఆదివాసి సాలిడారిటీ కౌన్సిల్, తెలంగాణ రాష్ట్ర మహిళా భద్రతా విభాగం శనివారం మండలంలోని మన్ననూర్, అమ్రాబాద్ గ్రామాల్లో కళాబృందం వెట్టిచాకిరీ నిర్మూలనపై అవగాహన కల్పించారు. వెట్టిచాకిరీ, బాలకార్మిక వ్యవస్థ, మానవఅక్రమ రవాణా, బాల్య వివాహాలపై కళాకారులు ఆటాపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమ